డాక్టర్ అచ్చన్న కుటుంబానికి న్యాయం జరగాలి:అమీర్‌బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని కో-ఆపరేటివ్ కాలనీలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వి ఎస్ అమీర్ బాబు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కడప నగరంలో అఖిలపక్ష పార్టీలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టినటువంటి ర్యాలీకి పోనివ్వకుండా తనను హౌస్ అరెస్టు చేయడం వైసీపీ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని వికృత చేష్టలు చేస్తున్నారని పశుసంవర్ధక శాఖలో డిడి డాక్టర్ అచ్చన్న దళితుడైనందుకు ఆయనను కిడ్నాప్ చేసి అన్నమయ్య జిల్లా రామాపురం గువ్వల చెరువు ఘాటు లోయలో ఆయన చనిపోవడం జరిగింది. అచ్చన్నది ముమ్మాటికి హత్యానని వివిధ రాజకీయ పార్టీలు మరియు ప్రజా సంఘాలు వారి కుటుంబ సభ్యులు అచ్చన్న హత్య పైన అనుమానాలు ఉన్నాయని రీ పోస్టుమటం చేసి సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలన్న డిమాండు చేస్తున్న మమ్మలను ఇలా వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షాల గొంతును నొక్కిందుకు పోలీసు వ్యవస్థలను అడ్డుపెట్టుకొని ఇలా అరెస్టులు చేయడం దారుణమని జగన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కాలం మనగడ సాధించలేదని తొందరలోనే ఈ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని అమీర్ బాబు అన్నారు. ఇందులో తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి జల తోటి జయకుమార్ తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ డిపోను మూసివేయాలనే ప్రయత్నం విరమించుకోవాలి:సిపిఐ

విశాలాంధ్ర - మైదుకూరు : రాయలసీమ ప్రధాన కూడలి అయిన మైదుకూరు పట్టణమందు ఉన్నటు వంటి ఆర్టీసీ డిపోను మూసివేయాలనే దురుద్దేశంతో పాలకవర్గం పావులు కదుపుతున్నారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చి ప్రజా అవసరాలను తీర్చే దానిలో భాగంలో మైదుకూరు బస్టాండు రాయలసీమ కూడలిగా మూడు రాష్ట్రాలతో అనుసంధానమై వేల మంది ప్రయాణికులతో కిటకిటలాడుతున్న బస్టాండ్ ను దానికి అనుసంధానంగా ఉన్న డిపోను ఎతివేయాలని ప్రయత్నిస్తున్న ఆర్టీసీ అధికారులపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా కార్యదర్శి పి.శ్రీరాములు, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఏ.వి. శివరామ్, సిపిఐ నాయకులు ఎస్.షావలి, ఐఏఎల్ నాయకులు ఎస్.సుబ్బారావు లు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా హైయర్ బస్సులను వందల సంఖ్యలో ఆర్టీసీకి అనుసంధానం చేసి ఏపీఎస్ఆర్టీసీని పాలకవర్గం నిర్వీర్యం చేసిందని దాన్లో భాగంగా మైదుకూరు డిపోలో దాదాపు 20 సర్వీసులను ఇప్పటికే తరలించారు. ఇప్పుడు మరో 14 సర్వీసులను తరలించడానికి అధికారుల సన్నద్ధమయ్యారని వారన్నారు. వెంటనే అధికారులు ఈ ఉద్దేశాన్ని విరమించుకోవాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏఐటియూసి మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

ఎండలు బాబోయ్ ఎండలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: నిండు వేసవి అరుదెంచడంతో ఎండలు మండుతున్నాయి. తీవ్రమైన ఈ ఎండలకు ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా వృద్దులు, పొలంపనులకు వెళ్లే రైతులు, వ్యవసాయ కూలీలు, కర్మాగారాలల్లో పనిచేసే శ్రామికులు చిన్నారుల పరిస్థితి చెప్పనలవికాదు. మహాశివరాత్రి పండుగ రానున్న నేపథ్యంలో రోజురోజుకు ఎండలు కసరుతున్నాయి. సాధారణంగా శివరాత్రి పర్వదినం అనంతరం ఎండలు ప్రారంభమవుతాయి. ఈ దఫా శివరాత్రి పండుగకు ముందే ఎండలు హడలెత్తిస్తున్నాయి. ఉదయం 8గంటలు తర్వాత ఎండలు తీవ్రతరమవున్నాయి. అక్టోబరు, నవంబరులో మొదలయ్యే చలి శివరాత్రికి శివశివ అంటూ వెలిపోతుందని పెద్దల నానుడి. ఇక ఉగాడికి ఊడ్చుకుని వెళుతుందంటారు. అయితే ఈ దఫా ఫిబ్రవరిలో శివరాత్రి పండుగ వచ్చింది. సాధంణంగా మార్చి నుంచి మే వరకు ఎండలు దంచికొడతాయి. ఈ ఎండలు ఎప్పుడెప్పుడు ముగుస్తాయా అంటూ ప్రజలు వేడుకుంటారు కూడా. అటువంటి ఎండలు ఫిబ్రవరి నుంచి విశ్వరూపం చూపించాయని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. విపరీతమైన ఎండలకు ముఖ్యంగా వడదెబ్బ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలుతాయని వైద్యులు చెబుతున్నారు. కావున ఎండలు ముగిసే వరకు ముఖ్యంగా రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని వైద్యులు వెల్లడిస్తున్నారు.

ఉపశమనం కలిగిస్తున్న మజ్జిగ చలివేంద్రాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో అటు పాత జూనియర్ కళాశాల సమీపంలో అలాగే వైఎస్సార్ సర్కిల్ పాత బస్టాండు ప్రాంతంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయి. వేసవిని దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, కోడి రమణలు ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలను స్పూర్తిగా తీసుకుని చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. మండు వేసవి అరుదెంచడంతో రోజురోజుకు ఎండతీవ్రతతో పాటు ఉష్ణోగ్రతలు కూడా గణనీయంగా పెరిగాయి. సాధారణంగా వేసవిలో దప్పిక సహజంగానే కలుగుతుంది. విపరీతమైన ఎండ వేడిమిలకు మార్కెట్‌లో లభించే చల్లని శీతలపానియాలు దప్పిక తీర్చిలేవు. వీటిని సేవించడం వల్ల ఇంకా దాహార్తి ఎక్కువతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి సమయంలో బానల్లో నింపిన చల్లని నీరు లేదా మజ్జిగ మాత్రమే దాహార్తిని తీర్చగలవు. వేసవి దాహార్తిని దృష్టిలో ఉంచుకుని జనసమర్ధవంతంగా ఉండే ప్రాంతాలలో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం పట్ల సర్వత్రా హర్షంవ్యక్తమవుతోంది. బహుశా వేసవి ముగిసే వరకు మజ్జిగ చలివేంద్రాలు కొనసాగించే అవకాశం ఉంది. ఏది ఏమైనా మండుటెండలకు అల్లాడిపోయే ప్రజలకు మజ్జిగ చలివేంద్రాలు కాస్త ఉపశమనం కలిగిస్తున్నాయని చెప్పడంలో సందేహంలేదు.

రుచికి శుచికి మిస్టర్ బిర్యానీ మిస్సెస్ పలావ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో రాజీవ్ పార్క్ దగ్గర శ్రీనాథ్ రెడ్డి మీగడ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నగర ప్రజల అభిరుచి మేరకు మిస్టర్ బిరియాని మిస్సెస్ పలావ్ టేక్ అవే హోటల్‌ను ప్రారంభించారు. శనివారం ఈ సందర్భంగా హోటల్ యజమానులు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఆహారపు అభిరుచులకు తగిన రుచికి, శుభ్రతకు తీసిపోని విధంగా బిరియాని, పలావ్ రంగంలో సరికొత్త రుచులను అందించేందుకు హైదరాబాద్ బిర్యానీ, గోదావరి పలావ్ రుచికరమైన మిస్టర్ బిరియాని, మిస్సెస్ పలావ్ ముందుంటుందని వారు తెలిపారు. బకెట్ బిర్యానీ ఐదు మందికి సరిపడు మంచి రుచికరమైన మిస్టర్ బిర్యానీ మీసెస్ పలావ్ ఇవ్వగలమని తెలిపారు. అలాగే చిన్నపిల్లలకు మంచి రుచి కరమైన వంటకాలతో మిస్టర్ బిర్యానీ మిసెస్ పలావ్ మా హోటల్ కూల్ డ్రింక్స్ ఐస్ క్రీమ్ అన్ని రకముల స్పైసీ లాగా అందించగలమన్నారు. భవిష్యత్తులో ఈ హోటల్ రంగంలో మరింత అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. కడప నగరానికేకాక రాష్ట్రవ్యాప్తంగా బ్రాంచ్లను విస్తరింప చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మీగడ కృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

విజయవంతంగా మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

విశాలాంధ్ర-సిద్దవటం : జగనన్న పాలనలో అమలు అవుతున్నా సంక్షేమ పథకాలు భవిష్యత్తులో కూడా కొనసాగటానికి జగనన్న పై నమ్మకం ఉంచి మద్దతిస్తామని మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ప్రజలు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేసారని మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవహర్ బాషా అన్నారు.మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామపంచాయతీలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జవహర్ బాషా ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి ఇంతకుముందు పాలనతో పోల్చుకుంటే జగనన్న పరిపాలనలో మీ కుటుంబానికి మంచి జరిగిందా? మన రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి గతంలో కంటే జగనన్న పాలనలో మంచి జరిగిందా?అలాగే గత ప్రభుత్వంలో కన్నా జగనన్న ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పెట్టిన పింఛన్, అమ్మబడి, ఆసరా, చేయూత వంటి అనేక పథకాల నగదును నేరుగా మీ అకౌంట్ లోకి వేయడం లేదా వాలంటీర్ల వ్యవస్థ ద్వారా నేరుగా మీ చేతికి అందించడం బాగుందా? జగనన్న పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు భవిష్యత్తులో కూడా కొనసాగించటానికి మీరు జగనన్న పై నమ్మకం ఉంచి మద్దతీస్తారా? అనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం జవహర్ భాష మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు ప్రజలు సంతోషంగా స్వాగతం పలుకుతూ వైఎస్‌అర్ ప్రభుత్వం పట్ల సంతృప్తిగా ఉన్నారన్నారు. ప్రభుత్వ పనితీరు పట్ల నేటి పాలన బాగున్నదని ప్రతి సామాజిక వర్గానికి మంచి జరుగుతుందని, సంక్షేమ పథకాల నగదును తమ ఖాతాల్లో జమ చేయటం వాలంటీర్ల వ్యవస్థ ద్వారా వారికి అందజేయటం పద్ధతి నచ్చినదని, నేడు అమలవుతున్న పథకాలు భవిష్యత్తులో కూడా కొనసాగాలని కోరుకుంటున్నామని, భవిష్యత్తులో ఈ కార్యక్రమాలు జరగటానికి జగనన్న పై నమ్మకం ఉంచి మద్దతు ఇస్తామని ప్రజలు వారి అభిప్రాయాన్ని తెలపడం జరిగిందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జవహర్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం గ్రామపంచాయతీ సచివాలయ కన్వీనర్ ఖాజా పీరాన్, మండల జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, వైయస్సార్సీపి నాయకులు అతికారి ప్రసాద్, ఎస్ రాజంపేట మాజీ సర్పంచ్ రమణ, జోన్నాదుల వెంకటరమణ, సిరిగిరి సుధాకర్, బత్తెన వెంకటయ్య, కల్లోజి వినోద్ కుమార్, బి.మునేయ్య, ఎస్ రాజంపేట సర్పంచ్ ప్రతినిధి వెంకటయ్య, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం -రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

ప్రజాస్వామ్య విలువలను ధ్వంసం చేస్తున్న పాలకులు

:సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-మదనపల్లి: నేడు భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొని, రాజ్యాంగాన్ని రక్షించుకునే పరిస్థితి ఏర్పడిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. దేశంలో దళితుల కోసం పోరాడే పార్టీ విసీకే పార్టీ అని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో దళితుల లక్ష్యంగా దాడులు దౌర్జన్యాల జరుగుతున్నాయి. ఆంధ్ర రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యం బదులలు.రాజారెడ్డి రాజ్యం అనుసరిస్తున్నారని అని అన్నారు. ఈ రోజుల్లో అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికితుట్లు పొడుస్తూ కేంద్రంలో మోడీ ఆంధ్ర రాష్ట్రంలో జగన్, నియంతల వివరిస్తూ పేదల లక్ష్యంగా దళితులు, అణగారినవర్గాల లక్ష్యంగా దాడులు చేస్తున్నారని. ఇది చాలా కాలం చెల్లవని. వీళ్ళకి గుణపాఠం చెప్పే రోజు దగ్గర పడ్డాయని

అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని డాక్టర్ పైనే కిడ్నాప్ చేసి చంపితే కూడా ముఖ్యమంత్రి పట్టించుకోని పాపాన పోలేదని. కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించిన పాపాన్ని కూడా పోలేదని అన్నారు. ఈనెల 11వ తేదీన విజయవాడలో నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేస్తామని దీనికి ప్రతి ఒక్కరూ వచ్చి సహకరించాలని కోరారు. కరోనా కాలంలో మాస్కు అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను రోడ్డుపైన చేతులు జోడించి రోడ్డుపైనే కొట్టి పిచ్చి ఆసుపత్రిలో చేర్చిచంపేశారని ఇలాంటి దౌర్భాగ్య నాయకులను ఎక్కడ చూడలేదని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలు, దొంగల పాలిస్తున్నారని. దొంగల నుంచి విముక్తి పొందడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని కోరారు. తమిళనాడు రాష్ట్రం తో పాటు అన్ని రాష్ట్రాల్లో దాడులను ఖండించడానికి పార్టీ పోరాడుతుందన్నారు. వి సి కె పార్టీ వ్యవస్థాపకులు తిరుమావళవన్ మాట్లాడుతూ కార్మికుల వ్యవసాయ, దళితుల, గిరిజనుల, మహిళల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసామని, కానీ నేడు వాటన్నిటికీ మించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని అనేటువంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న వాళ్లు ఇంత ప్రమాదకరమైన వ్యక్తులు కావడం వలనే మనం రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అనే

నినాదన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. మనం కాపాడుకుంటున్న ప్రజాస్వామ్యం వెలుగులను ధ్వంసం చేస్తున్నారని, బాబా సబ్ అంబేద్కర్ శ్రమించి రచించిన రాజ్యాంగం 70 సంవత్సరాలుగా కాపాడుకుంటున్న ప్రజాస్వామ్య విలువలను ఈ ఎనిమిది సంవత్సరాల లోనే వాళ్లు పూర్తిగా ధ్వంసం చేసే స్థాయికి దిగజారి పోయారని. కాబట్టి దేశాన్ని పరిపాలిస్తున్న వారు ఎవరు మనం అర్థం చేసుకొని ఒక అవగాహనకు రావాలని అన్నారు. ఈ దేశాన్ని బిజెపి పరిపాలిస్తుందని అందరూ అనుకుంటున్నారు. కానీ ఈ దేశాన్ని ఆర్ఎస్ఎస్ పరిపాలిస్తుందని అన్నారు. అధికారాన్ని పదిల పర్చుకోవడం కోసం కుల, మత హింసను ప్రేరేపించి, మతాన్ని, దేశాన్ని రాజకీయ లబ్ది కోసం బీజేపీ వాడుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన హామీలను గాలికొదిలేసి, నిధుల కేటాయింపులో మొండిచేయి చూపి ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన బీజేపీని 2024 ఎన్నికల్లో పాతాలంలోకి తొక్కేయాల్సిన అవసరం ఉందని, ఆవైపుగా ప్రజల్ని చైతన్యవంతం చేయడానికే రాజ్యాంగ రక్షణ రణభేరి మహాసభను నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. అనంతరం పలువురు ప్రసంగించారు. ముఖ్య అతిధులుగా ప్రజాయుద్దనౌక గద్దర్ కర్ణాటక మాజీ స్పీకర్ , శ్రీనివాసపురం ఎమ్మెల్యే రమేష్ కుమార్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, వికేసి పార్టీ తెలుగు రాష్ట్రాల ఇంచార్జ్ బాల సింగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ లో హాజరయ్యారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరుసూత్రాలు అమలు

రైతులకు రూ.6లక్షల వ్యవసాయ రుణాలు మాఫీ -రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్ సరఫరా :డా.నర్రెడ్డి తులసీరెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకివస్తే రాష్ట్రంలో రైతులందరికీ రుణమాఫీ, ఆరుసూత్రాల అమలు కార్యక్రమాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా.నర్రెడ్డి తులసీరెడ్డి అన్నారు. చెన్నూరులో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదని రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఆత్మహత్యల్లో జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలోఉందని అందువలన రైతులను అప్పుల ఊబి నుండి బయటకు తెచ్చేందుకు వ్యవసాయ రుణాలను రూ.6లక్షల వరకు మాఫీ చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందన్నారు. వంటగాస్ సిలిండర్ ధర విపరీతంగా పెరిగిందని గృహిణిలు వంటగదిలోకి పోవాలంటే జంకుతున్నారన్నారు. రూ.500లకే సిలిండర్ సరఫరా చేస్తామన్నారు. 15శాతం కుటుంబాలు రాష్ట్రంలో కటిక దరిద్రంలో నివసిస్తున్నాయని ఈ కుటుంబాలను పేదరిక కోరల నుండి రక్షించేందుకు ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.6వేలు ఆర్థికసాయం చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేకహోదా అమలు చేస్తామని పెట్టుబడిదారులు రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేలా చర్యలు చేపడుతారని నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొనబడిన అపరిష్కృతంగా ఉన్న కడప జిల్లాలో సెయిల్ ఉక్కు కర్మాగారం అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాంతీయ పార్టీలైన వైకాపా, టీడీపీ, జనసేన పార్టీలు బీజేపీ చేతిలో కీలుబొమ్మలని ఈ పార్టీలతో రాష్ట్రం అభివృద్ధి సాధ్యం కాదని కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదడమే నన్నారు. ఈ సమావేశంలో కమలాపురం కాంగ్రెస్ ఇన్‌చార్జి పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి, అమరనాధరెడ్డి, వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి సుబ్రమణ్య శర్మ, కార్యదర్శి ఓబయ్య, రాష్ట్ర కార్యదర్శి చార్లెస్, కర్నాటి చంద్రశేఖర్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి జయరామిరెడ్డి, జానకిరామ్, అంకాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, సందానిబాష, వెంకటరావు, ఏసయ్య, సమీవుల్లా, హబీబ్, షఫీ, జమీర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు రావాలి

మాజీ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశిభట్ల సాయినాథ్ శర్మ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం నాడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కాశిభట్ల సాయినాథ్ శర్మ ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని దర్శించుకోవడం జరిగింది ఆయనకు టీటీడీ అధికారులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బాది స్థాయిలో తరలివచ్చి ఆయనను ఘనంగా సత్కరించి ఆలయ మర్యాదలతో కోదండ దర్శనం చేయించడం జరిగింది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బాగుండాలి అంటే ప్రజలు సుభిక్షంగా ఉండాలి అంటే 2024 సంవత్సరంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని గెలిపిద్దాం. రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి తెలుగునాడు అధ్యక్షుడు కాశీభట్ల సత్య సత్యసాయి శర్మ అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం కోదండ రాముని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని కోదండ రాముని ప్రత్యేకమైన పూజలు చేయించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తప్ప వేరే వాళ్ళ ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర భవిష్యత్తు నాశనం అయిపోతుందని ఇప్పటికే మరో బీహార్ గా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో కంప్యూటర్ పరంగా ఐటి పరంగా అభివృద్ధి చెందిందంటే దానికి కారణం చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నారు. కాబోయే ముఖ్యమంత్రి నారా లోకేష్ అని ఆయన జోష్యం తెలిపారు. జగన్ ప్రభుత్వంలో ప్రజలు సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఉచిత పథకాలను అమలు చేసి రాష్ట్రం కుంటూ పడిందని ఆయన అన్నారు. కోదండరాముడు దయవల్ల రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణం చేయనున్నట్లు ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఒంటిమిట్టకు ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని రాష్ట్ర అధికార దేవాలయంగా ప్రకటించడం చంద్రబాబునాయుడు పుణ్యమే అన్నారు. ఆయన హయాంలో టీటీడీలో విలీనం చేయడం 100 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేశాడు తప్ప ప్రత్యేకంగా జగన్ ప్రభుత్వంలో చేసింది ఏమీ లేదని ఆయన దుయ్య పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అడ్వకేట్ ఆదినారాయణ, సీనియర్ జర్నలిస్టులు కిరణ్ కుమార్, ముస్తఫా, మహేశ్వరయ్య, ముని శంకర్, భరత్ కుమార్, కిషోర్ తదితరులు ఉన్నారు.

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు జెకెవై కిట్లు పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్నా విద్యా కానుకలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధం చేసిందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ అబ్జర్వర్ అధికారి సత్యనారాయణ, జిల్లా సీఎంఓ కేశవరెడ్డి, మండల విద్యాశాఖ అధికారితో కలిసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల డేటాను, జగనన్నా విద్యాకానుక కిట్లను ప్రభుత్వం జూన్ నాటికి విద్యార్థులకు అందించేందుకు రంగం సిద్ధం చేశారని, పాఠశాలల్లో భద్రపరుచుకునేందుకు రూములను నియమించడం, మెటీరియల్‌ను భద్రంగా పరిచేందుకు రూముల పరిశీలన ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో చర్చించడం జరుగుతుందని, విద్యాకానుకలను భద్రపరిచేందుకు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1నుండి 10వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం జగనన్నా విద్యాకానుక కిట్లను పంపిణీలకు సిద్ధం చేస్తుందని, జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష 69వేల మంది విద్యార్థులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ , ఈ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అచ్చెన్న మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : పశుసంవర్దకశాఖ డీడీ డాక్టర్ సి.అచ్చన్న హత్యపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మెంబర్ బండి జకరయ్య డిమాండ్ చేశారు. శనివారం నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకోవడం అన్యాయ మన్నారు. ఉదయాన్నే వచ్చి అరెస్టు చేయడం దారుణమన్నారు.

కిడ్నీ బాధితుడిని పరామర్శించిన తులసిరెడ్డి

విశాలాంధ్ర -వేంపల్లె: వేంపల్లె మండల పరిధిలోని చింతలమడుగుపల్లె గ్రామంలో ఓ కిడ్నీ బాధితుడిని శనివారం కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పరామర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తగా కొనసాగుతున్న బాలయ్యకు ఇటీవల కాలంలో కిడ్నీ సమస్య ఎదురైంది. ఈ క్రమంలో కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో బాలయ్యకు వైద్య చికిత్సలు నిర్వహించారు. ప్రస్తుతం బాలయ్య ఆరోగ్యం కాస్త కుదుటపడటంతో చింతలమడుగపల్లెలోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న తులసిరెడ్డి చింతలమడుగుపల్లెకు వెళ్లి బాలయ్యను పరామర్శించారు. ఆరోగ్య క్షేమ సమాచారం గురించి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఆయన బాలయ్యకు సలహా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర- పులివెం దుల: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి వైఎస్సార్ జిల్లా చింత కొమ్మదిన్నె మండలం ఊటు కరుకు చెందిన చీమల సూర్యభాస్కర్‌రెడ్డి సతీమణి కుమారి రూ.1,00,116లు విరాళం అందజేసినట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. ఆ మేరకు మొత్తాన్ని చెక్కు రూపంలో శనివారం గండిక్షేత్రంలో అందించినట్లు ఆయన వెల్లడించారు. అన్నదాన పథకానికి విరాళం అందజేసిన దాతలకు స్వామివారి శేష వస్త్రవులు, తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆయన తెలిపారు.

గర్భవతులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ప్రభుత్వఆసుపత్రిలో శనివారం మానవత సంస్థ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, బ్రెడ్, అరటి పండ్లు, బిస్కట్స్, పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి లక్ష్మీప్రియ, మానవత సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, మానవత గౌరవ కుటుంబ సభ్యులు ఏవి గోపాలరెడ్డి, జి చంద్ర శేఖరరెడ్డి, నారాయణరెడ్డి, బండి శివరామిరెడ్డి, నంబూరి సుబ్బారాయుడు, విజయభాస్కర్ రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మునిరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

వారణాసిలో భాగవత పారాయణం

విశాలాంధ్ర-పులివెందుల: ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వారణాసి (కాశీ)లో భాగవత పారాయణం కొనసాగుతోంది. ఇటీవల కాలంలో వైఎస్సార్, అనంతపురం జిల్లాల నుంచి సుమారు వెయ్యి మంది భక్తులు కాశీక్షేత్రం వెళ్లారు. ప్రతి ఏటా వీరందరూ వారణాసి వెళ్లి భాగవత పఠనం గావిస్తారని సీనియర్ పాత్రికేయులు యాగంటి బాలకృష్ణారెడ్డి వెల్లడించారు. భాగవత పారాయణ పఠనానికి భక్తులు విశేష సంఖ్యలో హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

పురుగుమందు తాగి యువతి ఆత్మహత్య

విశాలాంధ్ర-మదనపల్లి: పురుగుమందు తాగి యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం రామసముద్రంలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి మృతురాలి కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామసముద్రంలో కాపురం ఉంటున్న దంపతులు శివయ్య జయలక్ష్మి ల కుమార్తె అశ్వని (23) డిగ్రీ వరకు చదువుకుని ఇంటిపట్టునే ఉంటోంది. ఇంతలో ఏం జరిగిందో ఏమో..? అశ్వని తల్లి దండ్రులు మందలించారని గుళికల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధితురాలని చికితుల నిమిత్తం హుటాహుటీన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు ఆ యువతికి మెరుగైన వైద్య చికిత్స అందించిన కోలుకోలేదు. అప్పటికే పరిస్థితి విషమించి అత్యవసర విభాగంలోనే అశ్విని కన్నుమూసింది. అశ్విని ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రామసముద్రం ఎస్ఐ రవిచంద్ర తెలిపారు.

విశాలాంధ్ర వైఎస్ఆర్ కడప జిల్లా

వైసీపీ ప్రభుత్వంలో దళితులకు తీవ్ర అన్యాయం

టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ అచ్చాన్న హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ కడప కోటిరెడ్డి సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీకి వామపక్షాలు, ప్రజా సంఘాలు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి పాల్గొనడానికి వెళుతున్న టీడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డిని పోలీసులు అడ్డుకుని, హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా టీడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ డిడి డాక్టర్ అచ్చన్న హత్య కేసు దర్యాప్తును ఉమ్మడి జిల్లాల పోలీసులు తూతూ మంత్రంగా దర్యాప్తు చేశారన్నారు. దళిత అధికారినీ హత్య చేస్తే రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయకుండా చేతులు ఎత్తేసిందన్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి రాష్ట్రంలో దళితులపైన ఎన్నో దాడులు జరిగాయని వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దళితులకు తీవ్ర అన్యాయం చేస్తోందని దుయ్యపట్టారు. రాష్ట్రంలో అరాచక ప్రభుత్వం రాజ్యం ఏలుతోందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అచ్చన్న హత్య కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం జెట్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని ఎంఈఓ శంకరయ్య తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం జెట్పీ ఉన్నత పాఠశాల లోని పరీక్షా కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి మాస్ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పరీక్షా కేంద్రాల్లో సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశామన్నారు. సిద్దవటం జెట్పీ ఉన్నత పాఠశాలలోని ఏ సెంటర్లో 170 మంది విద్యార్థులు ఇంగ్లీష్ పరీక్షను రాయాల్సి ఉండగా ఒక విద్యార్థి గైర్హాజరు అయ్యాడన్నారు. అలాగే బి సెంటర్లో 140 విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయ్యారన్నారు. ఐదుగురు సిట్టింగ్ స్క్వాడ్ వచ్చారన్నారు. పరీక్షా కేంద్రం వద్ద ఎస్సై తులసి నాగ ప్రసాద్ 144 సెక్షన్ ను పకడ్బందీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ అధికారులు, చీఫ్, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గుండె నిండా శోకం అయినా పరీక్షకు హాజరు

విశాలాంధ్ర -వల్లూరు : ఒకవైపు కన్నతండ్రి మరణం మరోవైపు సంవత్సరం పాటు చదివి పరీక్షకు హాజరు కావడం రెండూ ఒకే సమయంలో రావడంతో గుండె నిండా శోకసంద్రంతో ఓ విద్యార్థి పదవ తరగతి పరీక్షకు హాజరైన ఘటన వల్లూరు మండల కేంద్రంలో నెలకొన్నది. వివరాల్లోకి వెళితే ఆదర్శ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థి పుష్ప తేజ తన తండ్రి శివశ్రీ శుక్రవారం రాత్రి కడప రిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. తోళ్ల గంగన్న పల్లికి చెందిన శివశ్రీ శుక్రవారం అనారోగ్యంతో కడప రిమ్స్ లో చికిత్స పొందుతూ హార్ట్ ఎటాక్ వచ్చి మృతి చెందాడు. ఎంఈఓ లిల్లెమ్మ విద్యార్థికి ధైర్యం చెప్పి ఇంటికి వెళ్లి పరీక్ష కేంద్రానికి విద్యార్థిని తీసుకొచ్చి పరీక్ష రాయించారు. అయితే విద్యార్థి తన తండ్రి మరణం ఒక వైపు తీవ్ర దుఃఖానికి గురిచేసింది కానీ సంవత్సరం పాటు చదివిన చదువు వృథా కాకూడదని ఉదేశంతో పరీక్షకు శోకసంద్రంతో హాజరయ్యారు.

13వ వార్డులో జగనన్నే మా భవిశ్యత్తు కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపాల్టీ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిశ్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసి పరిపాలన చేయడమే కాకుండా అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారని కొనిఆడారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేయడమే కాకుండా అమ్మఒడి, ఆరోగ్య శ్రీ పథకం పేదలకు వరంటాంటిదన్నారు. జగనన్నే మా భవిశ్యత్తు కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా పేదల సంక్షేమాన్ని తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం రూపొందించి ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకొని, ప్రభుత్వ పథకాలను వారికి ఏ విధంగా అందుతున్నాయో అని తెలుసుకునేందుకు జగనన్నే మా భవిశ్యత్తు కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

అసమర్ధ పాలనకు చరమగీతం పాడండి: టీడీపీ ఇంచార్జ్ భూపేష్

విశాలాంధ్ర-కొండాపురం: 2019 ఎన్నికల సమయంలో వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలుచేయడంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పూర్తిగా విఫలం అయ్యారని, అందువల్ల రాబోయే 2024సార్వత్రిక ఎన్నికల్లో అసమర్ధ పాలనకు చరమగీతం పాడి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును అధికారంలోకి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ దేవగుడి భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని గండ్లూరు, ఓబన్నపేట, సీతాపురం తదితర గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఇక్కడ గండికోట ముంపు బాధితులు నివసిస్తున్న పునరావాసా కాలనీ ఇక్కడ అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పునరావాసా కాలనీ అభివృద్ధి కొరకు నిధులు వెచ్చించి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, త్రాగునీరు వంటి మౌళిక వసతులు ఏర్పాటుచేశామని అప్పటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎలాంటి హామీ ఇవ్వనప్పటికి నిర్వాసితుల కష్టాలు చూసి రూ.6లక్షల 25వేల ప్యాకేజీ అందచేశామని అన్నారు. గత ఎన్నికల సమయంలో వైకాపా వారు రూ.10లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకున్నారు తప్ప నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన కూడ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని పేర్కొన్నారు. అదే కాకుండా రాష్ట్ర ప్రజలపై అధిక పన్నులు, అధిక ధరలతో విపరీతమైన దోపిడీకి తెరలేపారని దీంతో సామాన్యప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అన్నారు. అభివృద్ధి అనేది కనుచూపు మేర కనబడటం లేదని సంక్షేమం పేరుతో దోపిడి చేస్తున్నారని తెలియజేశారు. కావున ప్రజలందరు గమనించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గండ్లూరు నాగేశ్వరరెడ్డి, పొట్టిపాడు రామచంద్రారెడ్డి, ముచ్చుమర్రి రామసుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి, కొట్టాలపల్లె అరుణ్‌కుమార్ రెడ్డి, ఏటూరు రమణారెడ్డి, మహిళా అధ్యక్షురాలు పద్మజ, సీఎం సురేష్‌రెడ్డి, గిరీష్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అన్ని రంగాలకు పెద్దపీట

ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, నగర మేయర్ సురేష్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్య, వైద్యా ఆరోగ్య, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేసి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి. అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు సంయుక్తంగా అన్నారు. శనివారం కడప నగరపాలక సంస్థ, ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రవీంద్ర నగర్ పరిధిలో మోచంపేట, మారుతీ నగర్ పరిధిలో, ఫక్కీరు పల్లె పరిధిలో నూతనంగా 3 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఉపముఖ్యమంత్రి, నగర మేయర్‌ల చేతులు మీదుగా ప్రారంభించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో లోనే కాకుండా దేశవ్యాప్త చరిత్రలో కూడా 40 వేల పైచిలుకు ఖాళీగా ఉన్న పోస్టులను వైద్య రంగంలో భర్తీ చేసిన ప్రభుత్వం వైఎస్ జగన్ ప్రభుత్వమేనన్నారు. గతంలో హెల్త్ సెంటర్లో ఒక డాక్టర్ కూడా ఉండేవారు కాదని ప్రస్తుతం ఇద్దరు ఎంబిబిఎస్ డాక్టర్లను నియమించడం జరిగిందని, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ను కూడ ప్రారంభించారని ఇద్దరు ఎంబిబిఎస్ డాక్టర్లు ఒక డాక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉంటారన్నారు. సీఎం జగన్ ప్రభుత్వం వచ్చాక కొత్తగా 9 అర్బన్ హెల్త్ సెంటర్లను కడప పట్టణంలో ప్రారంభం చేసుకోవడం జరుగుతోందని వాటిలో ప్రస్తుతం మూడు అర్బన్ హెల్త్ సెంటర్‌లను ఈరోజు ప్రారంభం చేసుకోవడం జరుగుతోందని చెప్పారు. అనంతరం నగర మేయర్ కే సురేష్ బాబు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో విద్య, వైద్యా ఆరోగ్య, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేసి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని అన్నారు. ప్రతి పేదవాడు సమీపంలోని అర్బన్ హెల్త్ సెంటర్లను వినియోగించుకొని ప్రయోజనం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్లు నిత్యానంద రెడ్డి, ముంతాజ్ బేగం, కార్పొరేటర్లు అజమతుల్లా ఖాన్, బసవరాజు, షేక్ మహమ్మద్ షఫీ, పాకా సురేష్, నిరంజన్ రెడ్డి, కె. బాబు, రెడ్డి ప్రసాదు,జమాల్ బాషా, ఈటె రామచంద్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు, అదనపు డిఎం అండ్ హెచ్ ఓ ఉమామహేశ్వరరావు, ఎస్ ఈ రత్నాల రాజు, ఎంఈ నారాయణస్వామి డి ఈ రాజేష్ ఏ ఈ అంజలి కుమార్ నాయకులు తోట కృష్ణ, జయచంద్ర రెడ్డి, సుభాన్ భాష, వైద్యులు వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కెఎస్ఎన్ఆర్ ట్రోఫీ -2కె23 ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కందుల గ్రూప్ విద్యా సంస్థల అధిపతి, మాజీ శాసనమండలి, శాసనసభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త, కీ.శే.కందుల శివానంద రెడ్డి 74వ జన్మదినం పురస్కరించుకొని, కళాశాల స్పోర్ట్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నేడు కేఎస్ఎన్ఆర్ ట్రోఫీ 2కె23 ని వారి తనయులు, డైనమిక్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని, గెలుపు, ఓటమిని సమానంగా స్వీకరించాలని హితువు పలుకుతూ, వారం రోజుల పాటు జరిగే ఈ క్రీడాంశల్లో, రాయలసీమ నలుమూలల నుండి వివిధ ఇంజనీరింగ్ కళాశాల క్రీడాకారులు వేరు వేరు క్రీడలలో తలపడనున్నట్లు తెలుపుతూ ఈనెల 15 న తన తండ్రి 74 వ జయంతి సందర్భంగా ప్రథమ, ద్వితీయ స్థానాలను గెలుచుకున్న విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి, కె.ఎల్.ఎమ్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, వివిధ శాఖల అధిపతులు కళాశాల స్పోర్ట్స్ క్లబ్ సమన్వయకర్త వంశీ నాయక్, నారాయణ, కేఎల్ఏం మహిళ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గంగాదేవి, స్పోర్ట్స్ క్లబ్ సిబ్బంది,భోదన, బోధనేతర సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ కోదండరాముడి చక్రస్నానం

రాత్రి ధ్వజావరోహణంతో ముగియనున్న బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శనివారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతా రాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండ రామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో నటేష్ బాబు, సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

శంకర్ రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కమలాపురం : శ పి రవి రెడ్డి నగర సమీపంలోని పాడేరు వంక వద్ద ఉన్న పంట పొలాల్లో వైసిపి పార్టీకి చెందిన నాయకుడు కరుంగుడి. జయ శంకర్ రెడ్డి దారుణ హత్యకు గురైన విషయం అందరికీ తెలిసిందే. అయితే శనివారం శవ పరీక్ష అనంతరం భౌతిక కాయానికి నివాళులు అర్పించేందుకు నగరంలోని నివాసానికి కమలాపురం ఎమ్మెల్యే పి.రవి రెడ్డి. వైసిపి నాయకులు భౌతిక గాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఓదార్చిన వారికి అండగా ఉంటానని తెలిపారు. అధైర్య పడవద్దని, దోషులు ఎంతటి వారైనా శిక్ష పడేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. కడసారిగా శంకర్ రెడ్డి భౌతికకాయాన్ని చూసిన వెంటనే బోరున విలపించిన కుటుంబ సభ్యులు. భౌతిక కాయం వెంట రెండు కిలోమీటర్లు మేర తన స్వంత భూమిలో ఖననం వరకు నడిచిన ఎమ్మెల్యే వైసీపీ నాయకులు బంధుమిత్రులు, కార్యకర్తలు. నాయకులు మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి, డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ రాజుపాలెం ఎంవి సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ సి పుల్లారెడ్డి, నగర్ వైస్ చైర్మన్ మారు జోళ్ల శ్రీనివాసులు రెడ్డి, నారద బ్రదర్స్ మహమ్మద్ సాదిక్ తదితరులు హాజరయ్యారు.

ఘనంగా ముగిసిన ఉరుసు మహోత్సవం

విశాలాంధ్ర - కమలాపురం : కమలాపురం దర్గా- ఏ- గఫారియా ఖాదరియా ఉరుసు మహోత్సవాలు ఈనెల 5వ తేదీ నిషాన్ జెండాతో ప్రారంభమై ఆరవ తేదీన గంధం 7వ తేదీన ఉరుసు 8వ తహలీల్ తో కమలాపురం పెద్ద దర్గా ఉరుసు అంగరంగ వైభవంగా ముగిసింది. దర్గా పీఠాధిపతి (ముత్తు వలి) సజ్జద్ఏ మహమ్మద్ పైజుల్ గఫార్.షాఖాద్రి ఆధారంలో భక్తుల జన సదో హం నడుమున తహలీల్ కార్యక్రమాన్ని భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు నగరంలోని పండుగ వాతావరణం నడుమున కమలాపురం ఉరుసు మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మహోత్సవాలు పునస్కరించుకొని నిత్య అన్నదానం తో పాటు భక్తులకు మరెన్నో సదుపాయాలు ఏర్పాటు చేశారు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు కమలాపురం ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష శాసన సభ్యుడు పి రవి రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, కడప జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ తో పాటు అధికారుల లాంచనాలతో దర్గా -ఏ -గఫారియా ఈ సంవత్సరం ప్రభుత్వ అంచనాలతో స్వాముల వారికి పూలచందర్లు సమర్పించారు ఈ సన్నివేశాన్ని తిలకించిన భక్తులు కమలాపురం పెద్ద దర్గాకు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో ఆనందకర విషయం అన్నారు. ఎడ్లపందె పోటీలు గొప్ప ఖావాలి పోటీలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ నాలుగు రోజులు పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం వలన పక్క రాష్ట్రాలకు చెందిన తమిళనాడు కర్ణాటక తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దర్గాను సందర్శించి చక్కర చదివింపులు చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

11నెలలుగా అన్నదానం చేస్తున్న చల్లా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ 11నెలలుగా ఏ రోజు ఆగకుండా నిరంతరం అన్నదానాన్ని కొనసాగిస్తూ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గత 11నెలల నుండి నిరంతరాయంగా పట్టణ ప్రజలకు, నిరాశ్రయులకు, పాదాచారులకు, చుట్టుప్రక్కల గ్రామాల నుండి పట్టణానికి వచ్చే ప్రజలకు అలుపెరగని నాయకుడిగా ప్రజలకు తన వంతు సహాయంగా ఈ అన్నదానాలు ఎంచుకొని తనకున్న దానిలో కొంత గొప్ప దానం చేయాలని సద్గుణంతో ఉచిత వివాహాలు, ఉచిత విద్య ఉచితంగా పేదవారి వివాహ శుభకార్యాలకు ఉచిత భోజనాలు, కరోనా కష్టకాలంలో కూడ నాకెందుకులే అని ఇంట్లో కూర్చోకుండా అడిగిన ప్రతి ఒక్కరికి తనకు తోచినంత అన్నదానం, రైస్ ప్యాకెట్లు అందచేసి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో శనివారం కొర్రపాడు రోడ్డులోని పాతబస్టాండ్ వద్ద దాదాపు 700మందికి అన్నదానం నిర్వహించారు. పలువురు చల్లా రాజగోపాల్‌ను అభినందిస్తున్నారు.

పవిత్రమాసం రంజాన్

విశాలాంధ్ర-చెన్నూరు : చెన్నూరులోని సందానిబాష శనివారం ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసీరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా తులసీరెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు ఎంతో పవిత్రమైన మాసమని ఈ మాసంలో వారు ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలు చేసి పేద ప్రజలకు దానధర్మాలు చేస్తారన్నారు. ఇలాంటి మాసంలో పేదలకు ఉపవాస దీక్షలు చేసిన వారికి ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేయడం ఎంతో పుణ్యకార్యమన్నారు. చెన్నూరుకు తనకు మంచి అవినాభావ సంబందం ఉందని తులసీరెడ్డి గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఇన్‌చార్జి సుబ్రమణ్య శర్మ, రాష్ట్ర కార్యదర్శి చార్లెస్, ఏసన్న, మామిళ్ల బాబు, అమరనాథరెడ్డి, పలువురు పాల్గొన్నారు.

మార్గదర్శిపై రాజకీయ కక్ష సాధింపులు మానుకోవాలి

విశాలాంధ్ర-వేంపల్లె: అత్యంత విశ్వసీయత కలిగిన సంస్థ మార్గదర్శిపై రాజకీయ కక్ష సాధింపులు మానుకోవాలని కాంగ్రెస్‌పార్టీ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థ రాష్ట్రంలోనే కాక దేశంలోనే అత్యంత విశ్వసనీయత కలిగిన సంస్థ అన్నారు. గత ఆరు దశాబ్దాలుగా కొన్ని లక్షల సామాన్య ,మధ్యతరగతి కుటుంబాలకు పొదుపును ప్రోత్సహించి ,తక్కువ వడ్డీతో నిధులు సమకూరుస్తూ ఉన్నటువంటి సంస్థ అని తెలిపారు. 3000 మందికి ఉపాధిని కల్పిస్తూ, ప్రభుత్వాలకు 1325 కోట్ల రూపాయల పన్ను చెల్లిస్తూ 18 కోట్ల రూపాయలతో సామాజిక బాధ్యత కార్యక్రమాలను నిర్వహించిన అతి పెద్ద సంస్థగా పేర్కొన్నారు. ఇలాంటి విశ్వసనీయత సంస్థలపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి మార్గదర్శిని వేధించడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. ఇలాంటి దుశ్చర్యలను, కక్ష సాధింపు చర్యలను ప్రజాస్వామ్యవాదులు హర్షించ చరన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా మార్గదర్శి చిట్‌ఫండ్‌పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని కాంగ్రెస్‌పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర- కాశినాయన : జగనన్నతోనే అభివృద్ధి సాధ్యమని కాశినాయన మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ నల్లేరు విశ్వనాథరెడ్డి, మరియు మండల జడ్పిటిసి సత్యనారాయణ రెడ్డిలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మా నమ్మకం నువ్వే మా జగనన్న కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీ అవధూత కాశినాయన మండలం కత్తెర గండ్ల గ్రామ పంచాయతీలోని చెన్నవరం గ్రామ పరిధిలోశ్రీ అవధూత కాశినాయన మండలము వైసీపీ అధ్యక్షులు నల్లేరు విశ్వనాధ రెడ్డి, కాశినాయన మండలం దేవసాని సత్యనారాయణ రెడ్డి సచివాలయ కన్వీనర్ బిజివేముల రామక్రిష్ణా రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు పుల్లూరు మాబు, చిన్న వంకల రామసుబ్బారెడ్డి, పోతుగంటి బాదుల్లా ఆధ్వర్యంలో గృహసారథులు, వాలంటీర్లు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఈ 4 సంవత్సరాలలో జగనన్న చేసిన పరిపాలన గురించి, ప్రజలకు అందుతున్న పథకాలను వివరిస్తూ మరొక సంవత్సర కాలంలో జరగబోయే ఎన్నికల యందు మీ ఆశీర్వాదం మెండుగా జగనన్నకు ఉండాలని తెలుపుతూ ప్రతి ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించి ఆ ఇంటి సభ్యుడు చేత 8296082960 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇప్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు పుల్లూరు షమీల,డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కిక్కిరిసిన గండిక్షేత్రం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం మారెళ్లమడక పంచాయతీ పరిధిలోని గండిక్షేత్రం శనివారం భక్తులతో కిక్కిరిసింది. వెరుస సెలవులు రావడంతో గండిక్షేత్రానికి భక్తుల తాకిడి అధికమైంది. స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో తరలి రావడంతో గండిక్షేత్రం కిటకిటలాడింది. ఆలయ అధికారులు కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈవో ముకుందరెడ్డి మాట్లాడుతూ గండ క్షేత్రంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ నిత్య అన్నదాన పథకానికి భక్తులు కూడా విరాళాల విషయంలో సహకరించాలని ఆయన కోరారు.

క్రమం తప్పకుండా టీకాలు వేయాలి

విశాలాంధ్ర - వల్లూరు : అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు క్రమం తప్పకుండా టీకాలు వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని మల్లేశ్వరి అన్నారు. శనివారం వల్లూరు మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, ఇమ్యునైజేషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఏఎన్ఎంలతో మాట్లాడుతూ క్రమం తప్పకుండా చిన్నారులకు టీకాలు వేయాలని, అలాగే గర్భవతులకు ఐరన్ మాత్రలు అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ఫణీంద్ర, హెల్త్ సూపర్వైజర్ శివరామిరెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి పరీక్షలు రాస్తున్న విధ్యార్థులకు పకడ్బందీగా ఇన్విజిలేటర్లు, చీఫ్ డిపార్ట్‌మెంట్ పోలీసుల మధ్య గట్టి బందోబస్తుతో పరీక్షలు నిర్వహించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 176మంది విధ్యార్థులు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విధ్యార్థులు 169మంది, కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో విధ్యార్థులు 105మంది రాస్తుండటంతో ఇటీవల 3వ తేదిన తెలుగు పేపర్ లీకేజీ కావడంతో విధ్యార్థులకు శాపంగా మారిందని, కావున పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటుచేశారు. స్టేట్ అబ్జర్వర్ వెంకటకృష్ణారెడ్డి, డీఈఓ రాఘవరెడ్డి అదేశాల మేరకు పరీక్షా కేంద్రాల గట్టి బందోబస్తును ఏర్పాటుచేశారు.

జగన్ అన్నే మా భవిష్యత్తు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని 19 పంచాయతీ లలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమమును విజయవంతం చేయాలనీ మండల వైసీపీ నేత చేరెడ్డి చెన్నకేశవ రెడ్డి తెలిపారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు చేరెడ్డి నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ సచివాలయానికి ముగ్గురు చొప్పున నియమించిన కన్వీనర్లు, ప్రతి 50 నుంచి వంద ఇళ్లకు ఇద్దరు చొప్పున నియమించిన గృహ సారథులతో కూడిన సైన్యం ఈ కార్యక్రమమునకు సంబంధించి వారికి ప్రత్యేకమైన కిట్ బ్యాగ్‌లు అందచేయడం జరిగిందని 14 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమం ద్వారా సచివాలయాల పరిధిలో ప్రతి కుటుంబానికి గత 46 నెలలుగా సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలన ద్వారా ప్రజలకు చేస్తున్న మేలును వివరించి.. ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా సాగిస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం విజయవంతం చేయాలనీ వైసీపీ శ్రేణులను కోరారు . ప్రజల సమస్యలు తెలుసుకొని ఎంపిపి ద్రుష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి తప్పకుండ కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి:నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన టీడీపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి టీడీపీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నల్లారి మాట్లాడుతూ రోజు, రోజుకు వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందని, పాలన పట్ల ప్రజలు విసిగి పోయారని ఎన్నికలు ఎపుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారని ఖచ్చితంగా పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు పట్టం కట్టెందుకు సిద్ధముగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అందుకు టీడీపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తు, టీడీపీ ప్రభుత్వ హయాంలోని సంక్షేమ పథకాలు, ప్రస్తుత వైసీపీ ప్రజావ్యతిరేక పాలనపై ప్రజల్లోకి తీసుకొని వెళ్లి, అవగాహన కల్పించి, టీడీపీ పార్టీని బలోపేతం చేస్తు టీడీపీ గెలుపే లక్షంగా ముందుకు వెళ్లాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

అన్యాయాలను సహించం-ఎదుర్కొంటాం: హ్యూమన్ రైట్స్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజంలో పేద బడుగు బలహీనవర్గాల కు జరిగే అన్యాయాలను సహించం ఎదుర్కొని న్యాయం చేస్తామని షా సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అంకిపల్లి భువనేశ్వర్, అన్నమయ్య జిల్లా (ఒబిసి) సెల్ ఎ.శివకుమార్ పేర్కొన్నారు. సౌత్ ఇండియా ఇంచార్జి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ చేతుల మీదుగా గుర్తింపు (ఐడి), కార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా అంకిపల్లి భువనేశ్వర్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ నిబంధనలకు కట్టుబడి పని చేస్తామన్నారు. అన్యాయానికి గురైన బాధితులు తమ దృష్టికి తీసుకువస్తే అన్ని కోణాలలో క్షేత్రస్థాయిలో విచారించి న్యాయం చేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ఇక్కడ జరిగే అన్యాయాలను ఉన్నత స్థాయి హ్యూమన్ రైట్స్ దృష్టికి తీసుకుపోతామన్నారు.

శిశువు భవిష్యత్తుకు భరోసా వ్యాధి నిరోదక టీకాలు

విశాలాంధ్ర-పీలేరు: -నిరోధించగల వ్యాధుల నుంచి శిశువుకు జీవితకాలం రక్షణ కల్పించే చక్కటి ప్రక్రియ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమని జిల్లా వ్యాధినిరోదక టీకాల అధికారి డాక్టర్ ఉషశ్రీ తెలియజేశారు. శనివారం డాక్టర్ ఉషశ్రీ తలపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, వ్యాధి నిరోధక టీకాలు నిర్వహించ మొరవవడ్డిపల్లి,పీలేరు పట్టణ బి.వి రెడ్డి కాలని కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉషశ్రీ మాట్లడుతూ ప్రతి ఏ.యన్.యం.సూక్ష్మ ప్రణాళిక వారిగా శిశువుకి, నిర్దేశించిన సమయానికి,సమయపాలన పాటిస్తూ, సరియగు మోతాదులో జాప్యానికి తావులేకుండా, లబ్ధిదారులకు (శిశువుకు) వ్యాధినిరోదక టీకాలు ఇవ్వాలని, తెలిపారు.ముందు తరాలను అనారోగ్య దుస్థితినుండి కాపాడే ప్రక్రియ వ్యాదినోదకటీకాల కార్యక్రమం ఒకటేనని వ్యాధినిరోదకటీకాల ప్రముఖ్యతను గూర్చి తల్లులకు ఆరోగ్యసిబ్బందికి సూచనలిచ్చారు.తదుపరి కోవిడ్ నిబంధనలు, వాక్సిన్ యొక్క వి.వి.యం. రికార్డ్స్,రిపోర్ట్స్, పరిశీలించి ఆనందం వ్యక్తపరిచారు.కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, సి.హెచ్.ఓ.నారాయణ, పర్యవేక్షకులు కుసుమ, సి.హెచ్.ఓ. అయేషా, ఏ.యన్.య. విజయకుమారి, రేణుక,అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత మైనార్టీలపై దాడులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు

విశాలాంధ్ర -రాయచోటి టౌన్: దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ దళిత హక్కుల పోరాట సమితి రాయచోటిలోని స్థానిక ఎన్జీవో హోమ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ అధ్యక్షత వహించి నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రధాన వక్తగా విచ్చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా దళితులపైన మైనారిటీల పైన దాడులు హత్యలు అధికమయ్యాయని అన్నారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేసే దుర్మార్గమైన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని అన్నారు. స్వయాన ముఖ్యమంత్రి సొంత జిల్లా కడప నగరంలో డాక్టర్ అచ్చన్నను అపహరించి హత్య చేస్తే ప్రభుత్వంలోని వారు స్పందించిన పాపాన పోలేదని అన్నారు. వైసిపి నాయకులు చెప్తేనే పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదవుతున్నాయని లేదంటే నమోదు చేయడం లేదని విమర్శించారు. దళితుని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు విడుదలైన అనంతరం, వైసిపి నాయకులు అనంతబాబుకు చేసిన సన్మానాలు చూస్తుంటే దళితుల అంతం చూడటానికి పంతం పట్టినట్లుగా ఉందని అర్థమవుతున్నదని అన్నారు. రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన దళిత, గిరిజన, మైనార్టీ సంఘాల నాయకులు మాట్లాడుతూ దాడులు ప్రతిఘటించడానికి, దాడులు పట్ల ప్రభుత్వ విధానాలను ఎండగట్టడానికి ఎప్పటికప్పుడు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై మాట్లాడిన వారిలో, ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు విశ్వనాథ నాయక్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, మహిళా సంఘం నాయకురాలు సుమిత్ర, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురేష్ ,ప్రముఖ దళిత నాయకులు కొండపల్లి కేశవ్, లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు శంకర్ నాయక్, పౌర హక్కుల సంఘం నాయకులు రెడ్డయ్య, రవి ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు, డి హెచ్ పి ఎస్ నాయకులు హరి, సుధాకర్, బండరయ్య, గంగులయ్య పాల్గొన్నారు

డాక్టర్ అచ్చన్న హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

రీ పోస్టుమార్టం నిర్వహించాలి -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

విశాలాంధ్ర-రామాపురం : గువ్వల చెరువు ఘాట్‌లోని డాక్టర్ అచ్చన్న మృతి చెందిన స్థలాన్ని శనివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ బృందం పరిశీలించారు. అనంతరం రాయచోటి డిఎస్పి శ్రీధర్ లక్కిరెడ్డిపల్లె సిఐ వరప్రసాద్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది రాక్షస ప్రభుత్వమా.. ప్రజల సంక్షేమ ప్రభుత్వమా. రాష్ట్రంలో దళితులపై దాడులు, హత్యలు జరుగుతుంటే ఇప్పటివరకు సీఎం స్పందించక పోవడం ఏంటని ప్రశ్నించారు. నిజాయితీపరుడైన కడప పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అచ్చన్నను కిడ్నాప్ చేసి హత్య చేసి ఆత్మహత్యగా సృష్టించడం దారుణమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిని కాదని చీమ కూడా చిటుక్కు మన లేదని, అలాంటిది జిల్లా అధికారి డాక్టర్ అచ్చన్న అదృశ్యమై మృతదేహం బయటపడితే అది హత్యనా ఆత్మహత్యనా తీర్చడానికి పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రభుత్వము ముద్దాయిలకు వత్తాసు పలుకుతుందని రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులు అంటే ఈ ప్రభుత్వానికి ఎందుకంత వివక్షత అని ఆరోపించారు. డాక్టర్ అచ్చన్న హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అచ్చన్న మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్. నాగ సుబ్బారెడ్డి, వీరశేఖర్, సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, సిపిఐ నాయకులు బాదుల్లా, బాలు, చంద్రాయుడు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎండలో బయటకు వెళ్ళద్దు-వడదెబ్బకు గురి కావద్దు

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: ఎండలో బయటకు వెళ్ళద్దని,వడదెబ్బకు గురికావద్దని యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్) యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి విజ్ఞప్తి చేశారు. మాధవరం ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని రెడ్డివారి పల్లె ప్రాథమిక పాఠశాల నందు శనివారం జరిగిన సార్వత్రిక వ్యాధినిరోధక టీకాలు కార్యక్రమంలో భాగంగా గర్భవతులు, బాలింతలు, పాఠశాల విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఎండలు మండిపోతున్నాయని, ఇలాంటి సమయంలో బయటకు వెళ్తే.. కరోనా సోకుతుందో లేదో తెలీదుగానీ వడదెబ్బ తగలడం మాత్రం పక్కాయని ఎండలో ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా తిరిగితే శరీరం అదుపు తప్పుతుందని, శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ బలహీనపడి వడదెబ్బకు గురవుతారని తెలిపారు. చల్లని నీళ్లు తాగుతూ శరీరాన్ని సమతులంగా ఉంచుకోవటం ద్వారా వడదెబ్బ నుంచి బయటపడొచ్చని, చాలామంది బయట తిరిగితేనే వడదెబ్బ తగులుతుందని భావిస్తారని, అయితే ఇంట్లో కుర్చున్నవారికి కూడా వడదెబ్బ తగులుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ సి.హెచ్.ఓ కె.శిరోమణి, గ్రామ సచివాలయం ఏయన్ యం యస్.గీతాంజలి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సునిత, ఆశా కార్యకర్త టి.ఆనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలి

సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి మహేష్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో చెన్నయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 14 నుండి 30 వరకు చేపట్టే ప్రచార పాదయాత్రలను జయప్రదం చేయాలన్నారు. ప్రభుత్వ సంస్థలైన ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, బ్యాంకులు తదితర ప్రభుత్వ సంస్థలను అంబానీ, ఆదాని లాకు తాకట్టు పెట్టి ఉద్యోగుల కార్మికుల కడుపు కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ రైతులు సాగు చేసుకుంటున్నా భూములకు పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిపోయాయన్నారు. ధరలను అదుపులో ఉంచడంలో ప్రభుత్వాలు ఘోర వైఫల్యం చెందాయని విమర్శించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిజెపి, వైసిపికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు చేసిన ఆందోళనలు చేపట్టిన ప్రత్యేకించి విపక్ష నేతలపై ఈడి, సిబిఐ ని ప్రయోగించడం,అక్రమ కేసులు బనాయించే దుస్థితి కి దిగజారి పోయారని విమర్శించారు. ఆదాని, అక్రమాలపై జేపీసీ విచారణకు విపక్షాలు డిమాండ్ చేస్తే మోడీ సర్కార్ లో భయం మొదలైంది అన్నారు. రాహుల్ గాంధీని రాజకీయాలకు దూరంగా చేసే కుట్రలో భాగమే ఆయనపై అనర్హత వేటు వేయడం సోచనీయమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శులు దార్ల రాజశేఖర్, తిప్పన ప్రసాద్, చింతలపూరి నాగమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేశం ఎం ప్రసాద్, డి హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ సెక్రటరీ దార్ల నాగేశ్వరరావు, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి ఎం గంగాధర్,అంగన్ వాడి యానియన్ జిల్లా కో కన్వీనర్ నంద్యాల సరోజమ్మ, ఎపిఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వడ్డి జయసింహ, చిట్వేల్ మండల కార్యదర్శి సామా గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మాతమ్మ తల్లి...

ప్రజలందరినీ చల్లంగా చూడవమ్మా..

విశాలాంధ్ర -సుండుపల్లె : అమ్మలగన్న అమ్మ...మాతమ్మ తల్లి...ప్రజలందరినీ చల్లంగా చూడవమ్మా అని సుండుపల్లె మండలం వైసిపి నేత తిరుమలరెడ్డి (మంత్రి) శివారెడ్డి అన్నారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు శనివారం ఆయన మండల పరిధిలోని మడితాడు గ్రామం మాతమ్మ హరిజనవాడకు సమీపంలో వెలసి ఉన్న మాతమ్మ తల్లి తిరుణాల సందర్భంగా ఆలయానికి వెళ్లి మాతమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాతమ్మ తిరుణాలకు చాందిని బండ్లు కట్టిన వాసరాచపల్లి, కేకలదొడ్డిపల్లి లోని వారి ఇళ్లకు వెళ్లి కలిశారు. ఈ కార్యక్రమంలో జంగమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అందెల వెంకటరమణ, వైసిపి నాయకులు బాబు రెడ్డి, శాంత కుమార్ రెడ్డి,ఆలయ పూజారి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో అన్నదానం మిన్న

అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్

విశాలాంధ్ర-రామాపురం : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి వాస్తవ్యులు కీర్తిశేషులు సి.లక్ష్మిపతి గారి 15వ వర్ధంతి సందర్భంగా భార్య సి.కృష్ణకుమారి ఆర్థిక సౌజన్యంతో స్థానిక బండ పల్లె ప్రేమాలయం వృద్ధాశ్రయం నందు అన్నదానం చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ద్వారా నిర్వహిస్తున్నామని పేద ప్రజలకు సహాయం చేసే అవకాశం కలగడం భగవంతుడు మానవులకు ఇచ్చిన గొప్ప వరం అని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ డబ్బులు వృధా చేయకుండా ఇలా ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు. అనంతరం దాత సి.కృష్ణ కుమారి మాట్లాడుతూ ఈ రోజు మా ఆయన సి. లక్ష్మిపతి గారి 15 వ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో అన్నదానము చేయడం జరిగిందని తెలిపారు. అలాగే రాబోయే రోజులలో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి హరీష్ చంద్ర, కుమారుడు సి.రవితేజ, కోడలు మీన, కూతురు లక్ష్మి ప్రత్యూష, అల్లుడు శ్రీహరి, యాక్షిత్, జ్యోతి, యశ్వంత్, శ్రీకాంత్, శ్రీహన్ ఆశ్రమమ్ మేనేజర్ సుబ్బయ్య, వృద్ధాశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసుల రెడ్డి అరెస్టు అక్రమం

:చమర్తి జగన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి ని అరెస్టు చేయడం అక్రమమని., ఆయన అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి సీనియర్ నాయకులు,రాజు విద్యాసంస్థల అధినేత చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ డి.డి డాక్టర్ అచ్చన్న హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతూ అఖిలపక్షం కడప పట్టణ ర్యాలీలో పాల్గొంటున్న తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులు రెడ్డిని అడ్డుకొని అక్రమ అరెస్టు చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. డాక్టర్ అచ్చన్న మృతి పై పలు అనుమానాలు ఉన్నాయని, పథకం ప్రకారం హత్య చేశారని, ఇది ముమ్మాటికి హత్యేనని ఆరోపిస్తూ పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, బాధిత డాక్టర్ అచ్చన్న కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమిస్తే అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని అన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఈ సందర్భంగా జగన్ రాజు డిమాండ్ చేశారు.

ప్రపంచ తెలుగు సాహితీ ఉత్సవాలకు భ్రమరాంబికకు ఆహ్వానం

విశాలాంధ్ర-కలికిరి : అంతర్జాతీయ ప్రమాణాలు గల ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన శ్రీ శ్రీ కళా వేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో ఈనెల తొమ్మిది పదవ తేదీలలో తిరుపతి మహతి ఆడిటోరియం వేదికగా నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాలు కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా కలికిరి పట్టణంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల ఉన్నత పాఠశాల నందు తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న శివరాత్రి భ్రమరాంబిక కు నిర్వాహకులు అంతర్జాలం ద్వారా ఆహ్వాన పత్రికను పంపినట్లు తెలిపారు ఈ సందర్భంగా భ్రమరాంబిక మాట్లాడుతూ.. ఆహ్వాన పత్రికను పంపినందుకు అంతర్జాతీయ శ్రీ కళా వేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, శ్రీ శ్రీ కళా వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తాహరి సర్వోత్తమ నాయుడు, కొల్లి రమావతి ,ఈశ్వరి భూషణం, చిట్టె లలిత, మరియు కార్యనిర్వహకులకు ప్రత్యేక కృతజ్ఞతాభి వందనాలు శివరాత్రి భ్రమరాంబిక తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి: రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ తీవ్రంగా గాయపడ్డ సంఘటన చౌడేపల్లి మండలంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని మేలుపల్లికి చెందిన నాగరాజు భార్య ఈశ్వరమ్మ 35, కొడుకు వెంట ద్విచక్ర వాహనంలో బోయకొండ సమీపంలోని దిగుపల్లిలో జరుగుతున్న ఈవో మీటింగ్ కు వెళుతూ బైకు అదుపు తప్పి దిగువపల్లి క్రాస్ వద్ద పడి తీవ్రంగా గాయపడింది. తీవ్రంగా గాయపడ్డ బాధితురాలని చికిత్సల నిమిత్తం 108 వాహనంలో మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పెద్దమ చికిత్స అనంతరం ఆమె పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు వెంటనే తిరుపతి రుయా కి వెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపే

విశాలాంధ్ర-రామసముద్రం: తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ శనివారం తెలిపారు. నెల్లూరులో శుక్రవారం జరిగిన టిడిపి జోనల్ సమావేశంలో మదనపల్లి నియోజకవర్గం రామసముద్రం మండలానికి చెందిన తొమ్మిదవ క్లస్టర్ ఇంచార్జ్ సీతప్ప జోనల్ గ్రేడింగ్ లో ఉత్తమ స్థానం రావడంపై మండల టిడిపి నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతప్పను సత్కరించారుమండల విజయ్ కుమార్ గౌడు మాట్లాడుతూ జోనల్ స్థాయిలో రామసముద్రం మండలానికి,మదనపల్లె నియోజకవర్గానికి గుర్తింపు రావడం మనందరికీ గర్వకారణం అని, సీతప్ప చేసిన కృషిని చంద్రబాబు నాయుడు మనస్ఫూర్తిగా అభినందించారన్నారు. సీతప్ప మాట్లాడుతూ మండల టీడీపీ నాయకులు,కార్యకర్తల కృషి ,ప్రోత్సాహం వల్ల జోనల్ స్థాయిలో రామసముద్రం మండలంకు పార్టీలో గుర్తింపు వచ్చిందని ,ఇది అందరి విజయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌని వారి శ్రీనివాస్ గౌడ్ గౌని వారి ప్రదీప్ రెడ్డి మాజీ జెడ్పీటీసీ శివశంకర్, చిన్నస్వామి,ఎల్ శివ, వేణు, వెంకటరమణ, సలీమ్,చంద్రప్ప,ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర - రాజంపేట: ఆకలితో అల్లాడుతున్న నిరుపేద నిరాశ్రయులను ఆదుకునేందుకు తమ వంతు సహాయంగా శనివారం పట్టణ కేంద్రంలోని కొత్త బస్టాండ్, రైల్వే స్టేషన్, పాత బస్టాండ్ తదితర ప్రాంతాలలో ఉన్నటువంటి అభాగ్యులకు సోదరుడు భాస్కర్ కుమారుడు బచ్చోటి ప్రణయ్ దీప్, కుమార్తె బచ్చోటి ప్రణీత లు అల్పాహారం ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా నిలిచి, మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మా పెద్దనాన్న బచ్చోటి రామకృష్ణ భౌతికంగా మా నుంచి దూరమైనప్పటికీ ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ రెండవ వర్ధంతి సందర్భంగా నిరుపేద అభాగ్యులకు అల్పాహారం ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో నిరుపేద అభాగ్యులను ఆదుకునేందుకు సహాయ సహకారాలు చేయాలని కోరారు.

వాసు అరెస్టు అప్రజాస్వామికం

విశాలాంధ్ర-గాలివీడు : టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి అరెస్టు అప్రజాస్వామికమని మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్యలు పోలీసుల తీరుపై మండి పడ్డారు. శనివారం ఆయన కార్యాలయం గాయత్రీ టవర్స్‌లో ఉండగా పోలీసులు వాసును బలవంతంగా అరెస్టు చేసి సికే దిన్నె పోలీస్ స్టేషన్కు తరలించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి తప్పులు చేయకపోయినా టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించడం పోలీస్ అధికారులకు దినచర్యగా మారిందన్నారు. రానున్నది టిడిపి ప్రభుత్వమేనని ఇలాంటి పరిణామాలే జరుగుతూ ఉంటే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్థసారథి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి, డా.రామచంద్రారెడ్డి, భద్రప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర కమిటీలో కె కె చౌదరి

విశాలాంధ్ర-చిట్వేలి : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు 400 రోజులు 4000 కిలోమీటర్ల లక్ష్యంగా చేపట్టిన యువగళం పాదయాత్ర కమిటీలో చిట్వేలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులుగా వున్న కె కె చౌదరి పాదయాత్రలో నారా లోకేష్‌తో కలిసి కూడేరు సంగమేశ్వర ఆలయంలో జోడు లింగేశ్వర స్వామి వారినీ దర్శించు కోవడం జరిగింది. కె కె చౌదరి మాట్లాడుతూ నారా లోకేష్ వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా వ్యతిరేక విధానాలపై మరియు విద్యార్థి యువత నిరుద్యోగుల పక్షాన యువగళమై పాదయాత్ర చేస్తున్నారని ఈ పాదయాత్రలో భాగస్వామ్యం అయ్యే గొప్ప అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని మరియు మరింత బాధ్యతను పెంచిందని తెలియజేశారు. ఈ పాదయాత్రలో నారా లోకేష్ ప్రతి ఒక్కరిని కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రజాగళమై ఏరోజుకి ఆరోజు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని తెలియజేశారు. ఈ పాదయాత్రకు మహిళలు హారతులతో, యువత కేరింతలతో ప్రతిరోజు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పాదయాత్రకు వస్తున్న ప్రజా స్పందనను చూసి ప్రభుత్వంలో వణుకు మొదలైందని తెలియజేశారు. ఈ పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో పెను మార్పులు తీసుకువస్తుందన్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-చిట్వేలి : చిట్వేలి మండలం మైలపల్లి పంచాయతీ ఎం రాచపల్లి గ్రామంలో శనివారము నాడు సీతారాముల కళ్యాణంఅత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు అలంకారాలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణ తిలకించి కాయ కర్పూరము సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు పానకం వడపప్పు గుగ్గిళ్లు ప్రసాదం వితరణ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం స్వామివారిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కడప ఆర్జెడి

విశాలాంధ్ర-కలికిరి: - కలికిరి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ లో గల చదివేవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కడప ఆర్.జే.డి వెంకటక్రిష్ణారెడ్డి సందర్శించి స్థానికంగా ఉన్న మండలం మొత్తానికి జగనన్న విద్యా కానుకల నిల్వ గోదామును తనిఖీ చేశారు. అనంతరం పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మరియు రెడ్డి వారి పల్లె లో బాలుర ఉన్నత పాఠశాలు సందర్శించారు ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న నాడు నేడు కార్యక్రమంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్, ప్రకాష్ పాల్గొన్నారు.

సొంత నిధుల తో చెరువు మరమ్మత్తు పనులు

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని ఎలా నెల్లూరు పంచాయతీ లోని అనపల్లె చెరువు పనులమరమ్మత్తులను సర్పంచ్ ఉదయ శంకర్ రెడ్డి ఎంపీటీసీ పద్మలు తన సొంత నిధులతో మరమ్మతు పనులను చేపట్టారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కాకముందే చెరువు మరమ్మతులు చేపడితే ఆయకట్టు రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు అందుకే చెరువు పనులు చేపడుతున్నాడు చెప్పారు రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు కార్యక్రమంలో వైకాపా నాయకుడు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ లెక్చరర్ల సంఘ పరిష్కారానికి సింహ స్వప్నం రవి

విశాలాంధ్ర-పీలేరు:- రాష్ట్రంలోని జూనియర్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి సింహ స్వప్నం రాష్ట్ర జూనియర్ లెక్చరర్ల సంఘ అద్యక్షుడు రవి అని ఆ సంఘ నేతలు,నాయకులు పేర్కొన్నారు.లెక్చరర్ల సంఘం ఏర్పడినప్పటి నుంచి ప్రతి లెక్చరర్లకు ఎటువంటి సమస్య వచ్చినా తన సమస్యగా భావించి యుద్ధ ప్రాతిపదికన ఆ సమస్యను పరిష్కరిస్తున్న ఏకైక జూనియర్ లెక్చరర్ల సంఘ నాయకులు రవికే సాటి. ఆయన జూనియర్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి సింహ స్వప్నంలాంటోడు.అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత రాష్ట్ర విభజన తర్వాత ఆయన ఆంధ్ర ప్రదేశ్ లో రవికి తెలియని వారు లేరు. రాష్ట్రంలో ఉన్న జూనియర్ కళాశాలలోని సదుపాయాలు, సౌకర్యాలు, సమస్యలు ప్రతి ఒక్క విషయానికి నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలకు పరిష్కారం చేస్తున్న ఏకైక నాయకులు రవి ఒక్కరే.అంతేకాకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న బోధన సిబ్బందికి వారి అర్హతలను బట్టి నిష్పక్షపాతంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు కమిషనర్ కార్యాలయానికి వెళ్లి ఎందరికో ప్రిన్సిపాళు ,లెక్చరర్లుగా పదోన్నతులను కల్పించారు అందుకే ఆయనను ప్రతి ఒక్కరు మనకు ఏదైనా సమస్య వస్తే సింహంలాంటి రవి ఉన్నాడన్న భరోసా ప్రతి లెక్చరర్ కు కలదు. బోధన సిబ్బంది ఏదైనా సమస్యను తీసుకొని వెళ్తే రవి చెప్పుడు చేసేస్తాడు అంతే, దీంతో బోధన సిబ్బంది ఆనందాలకు హద్దులు ఉండవు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను బలోపేతం చేయడమే కాక నిరుపేద విద్యార్థులకు రవికిరణాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు ఇంకను ఇంటర్మీడియట్ కార్యాలయం నుంచి విద్యార్థులకు వచ్చే ప్రతి రాయితీలను అందించడంలో రవికి సాటి లేరు.రాష్ట్రములోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు బలోపేతం చేస్తూ మరోవైపు ప్రస్తుతం మన రాష్ట్రంలో ఏర్పడిన నూతన జిల్లాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని లెక్చరర్ సంఘాలుగా ఏర్పరిచి వారందరినీ ఒకే తాటిపై తెచ్చిన ఏకైక వ్యక్తి రవి కె సాటి అని చెప్పవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే రవికి సరిలేరు నీకెవ్వరు అని చెప్పవచ్చును. అనంతరం రవి కి లెక్చరర్ల సంఘ నాయకులు ఘనంగా శాలువాతో సత్కరించారు.అలాగే రవికి అభినందనలు తెలిపిన వారిలో హేమలత, నాగసురేష్,తులసి రామిరెడ్డి,వంశీ,రాజనాల, వంశీ, కిషోర్, వసంత కుమార్, సత్యనారాయణ, రామకృష్ణ, దామోదర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, ఢిల్లీ ప్రసాద్ రెడ్డి, నూతనంగా ఏర్పడిన లెక్చరర్ల సంఘ నాయకులు,పదోన్నతులు పొందిన వారు ధన్యవాదములు తెలిపారు.

కిడ్నీ వ్యాధి బాధితుడిని ఆదుకున్న జిన్నా సేవా సంస్థ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అనారోగ్యంతో మంచానికి పరిమితమైన ఇంటి యజమాని కుటుంబాన్ని జిన్నా సేవా సంస్థ ఛైర్మన్ జిన్నా షరీఫ్ ఆదుకున్నారు. రాయచోటి పట్టణంలోని రాయుడు కాలనీకి చెందిన నిరుపేద కుటుంబ యజమాని కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని వైద్యం కోసం ఖర్చులు భారంగా మారాయని సంజీవ (చిన్నా) గారు జిన్నా సేవా సంస్థకు వివరించగా సంస్థ వారు బాధితుడు ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

హాస్టల్ విద్యార్థికి కరెంట్ షాక్

పరిస్థితి ఆందోళనకరం.. తిరుపతికి రెఫర్

విశాలాంధ్ర-మదనపల్లి: హాస్టల్లో ఉంటూ మిద్ది పైన చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థికి శనివారం సాయంత్రం కరెంట్ షాక్ కొట్టి తీవ్రంగా గాయపడ్డాడు. అపశమార్గ స్థితికి చేరుకున్న బాధితులని స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై బాధితుని కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు వివరాలు... పుంగనూరు మండలం చంద్రమాకులపల్లి పంచాయతీ, ఎల్లారు బైలుకు చెందిన అలకం భాస్కర్ నాయుడు కుమారుడు అలకం నందకిషోర్ 16, మదనపల్లి లోని ఓ ప్రైవేట్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో స్థానిక చర్చ హై స్కూల్ ఎదురుగా ఉన్న సమీరా కాంప్లెక్స్ పైన పదో తరగతి విద్యార్థులకు హాస్టల్ నిర్వహిస్తున్న గదిపై శనివారం సాయంత్రం చదువుకుంటూ తలకు తగిలేంత ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లకు ప్రమాదవశాత్తు తల తగలడంతో కరెంటు షాక్ కొట్టి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్సల అనంతరం అతని పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతికి రిఫర్ చేశారు. ఘటనపై టూ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పురుగుమందు తాగి యువతి ఆత్మహత్య

విశాలాంధ్ర-మదనపల్లి: పురుగుమందు తాగి యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం రామసముద్రంలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి మృతురాలి కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామసముద్రంలో కాపురం ఉంటున్న దంపతులు శివయ్య జయలక్ష్మి ల కుమార్తె అశ్వని (23) డిగ్రీ వరకు చదువుకుని ఇంటిపట్టునే ఉంటోంది. ఇంతలో ఏం జరిగిందో ఏమో..? అశ్వని తల్లి దండ్రులు మందలించారని గుళికల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధితురాలని చికితుల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు ఆ యువతికి మెరుగైన వైద్య చికిత్స అందించిన కోలుకోలేదు. అప్పటికే పరిస్థితి విషమించి అత్యవసర విభాగంలోనే అశ్విని కన్నుమూసింది. అశ్విని ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రామసముద్రం ఎస్ఐ రవిచంద్ర తెలిపారు.

రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: ఆత్మహత్యకు యత్నించిన రైతు మృతి చెందాడు. రామసముద్రం మండలంలో శనివారం జరిగిన ఘటనపై పోలీసులు మృతుని కుటుంబ సభ్యుల కథనం.. మండలంలోని మినికి పంచాయతీ, మొగాడి గొల్లపల్లికి చెందిన వెంకటరమణ కుమారుడు రైతు డి.చంద్రయ్య 56, తన భార్య చనిపోవడంతో ముగ్గురు పిల్లలను అత్తగారి ఇంట్లో వదిలేసి ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఏం జరిగిందో ఏమో.. శుక్రవారం తాను ఉంటున్న గ్రామంలోనే విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి బాధితున్ని చికిత్స నిమిత్తం వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించినా ఆరోగ్యం కుదుట పడకపోవడంతో శనివారం సాయంత్రం రైతు చంద్రయ్య కన్ను మూశాడు. సమాచారం అందుకున్న రామసముద్రం ఎస్ఐ రవిచంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డిమాండ్లను పరిష్కరించేవరకు పోరాటం సాగిస్తాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేవరకు పోరాటం కొనసాగిస్తామని ఏపిజెఏసి అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏపిజెఏసి రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసమే ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్య, కార్మిక,రిటైర్డు, కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పోరాటం చేస్తున్న ఏపిజెఏసి అమరావతి నాయకత్వానికి ఉద్యోగుల అందరి మద్దతు ఉందన్నారు. ఒకప్పుడు జీతం పెరిగితే సంతోష పడే వాళ్ళం, ప్రస్తుతం మాత్రం జీతం పడితే సంతోషించే స్థాయికి వచ్చామన్నారు. డిమాండ్లను పరిష్కరించడంలో ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి ఇలాగే కొనసాగితే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఉద్యోగుల సమస్యలు పరిష్కారం లో ప్రభుత్వం చేస్తున్న జాప్యం వల్లనే ఉద్యమం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ నెల 29 వరకు దశల వారీగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

కలిసుంటే కలదు సుఖం..

అనురాగం, ఆత్మీయతకు..ఉమ్మడి కుటుంబం

దూరమవుతున్న ప్రేమానురాగాలు -చిన్న కుటుంబాలకే మొగ్గు చూపుతున్న ఈ తరం
కనుమరుగవుతున్న అనుబంధాలు..కన్నవారికి శోకం -వేరు కుటుంబాలతో చింతలు.. చిక్కులెన్నో

విశాలాంధ్ర -రాజంపేట: ఒకప్పుడు వ్యవస్థలను శాసించిన ఉమ్మడి కుటుంబాలు నేడు విచ్ఛిన్న స్థితికి చేరుకుంటున్నాయి.అందుకు పదేళ్లలో జిల్లాలో పెరుగుతున్న కుటుంబాల సంఖ్య ఉదాహరణ. చిన్న కుటుంబం చింతలేని కుటుంబంగా భావిస్తున్న నేటితరం వేరు పడేందుకు ఆసక్తి చూపుతూ లేని ఆపత్కాల సమయాల్లో చిక్కులు తెచ్చుకోవడమే గాక కన్నవారికి శోకాన్ని మిగిల్చుతోంది.వేరు కుటుంబాలతో ప్రేమానురాగాలు దూరం అవుతున్నాయి.ప్రపంచీకరణ నేపథ్యంలో అందరూ పనిచేస్తేనే కుటుంబం గడిచే పరిస్థితి లేకపోవడం. మారుతున్న కాలానికి తగ్గట్టు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ఉన్న ఊరును, కన్న వాళ్లను విడిచి వెళ్లాల్సిన పరిస్థితులు కూడా వేరు కుటుంబాలకు కారణమవుతున్నాయి. గాడి తప్పుతున్న ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పై విశాలాంధ్ర ప్రత్యేక కథనం. వ్యవస్థలను శాసించిన ఉమ్మడి కుటుంబాలు నేడు విచ్ఛిన్న స్థితికి చేరుకుంటున్నాయి.ఆ వ్యవస్థ క్రమంగా బీటలుగా మారాయి. పెరుగుతున్న జనాభాలో చిన్న కుటుంబాల సంఖ్య చాలా ఎక్కువగా పెరిగింది. ఒకప్పుడు మనం అనే పదానికి పర్యాయంగా నిలిచిన ఉమ్మడి కుటుంబాలు.. నేడు వేరు బాట పట్టాయి.జన సమూహాన్ని తలపించే ఉమ్మడి కుటుంబాల్లో ప్రపంచీకరణతో పాటు మారుతున్న వ్యక్తిగత స్వలాభాపేక్ష వేరు కుటుంబాలకు బీజం వేశాయి. దీంతో కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు సైతం పలుచన పడిపోతున్నాయి.చిన్న కుటుంబం చింతలేని కుటుంబం గా భావిస్తున్న నేటితరం ఒకప్పటి ఉమ్మడి కుటుంబ లాభాలను, సమిష్టిత్వాన్ని మరిచిపోతున్నాయి. ఒకరి మాటపై కట్టుబాటుతో ఉండడం బానిసత్వంగా భావిస్తున్నారు. తామే కుటుంబాలకు పెద్దగా వ్యవహరించాలి అనుకోవడం కూడా ఒక కారణమవుతోంది. అయితే మారుతున్న కాలానికి తగ్గట్టుగా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ఉన్న ఊరును, కన్న వాళ్లను వదిలి పట్నంలో కాపురం పెట్టాల్సిన పరిస్థితులు కూడా చిన్న కుటుంబాల సంఖ్య పెరగడానికి ప్రోత్సాహంగా చెప్పుకోవచ్చు. ఉమ్మడి కుటుంబంలో ఒకప్పుడు ఎంతో సంతోషంగా గడిపేవారు. ఈ విషయం ఇప్పటివరకు చాలామందికి తెలియదు. అంతేకాదు ఈ పేరు చాలామందికి పెద్దగా పరిచయం లేని పదం అనే చెప్పాలి.ఎందుకంటే ఒకప్పట్లో అందరూ కలిసిమెలిసి ఉండేవారు.ఒక కుటుంబంలోని అన్నదమ్ములే పెళ్లిళ్లు అయినా కూడా వారి పిల్లలతో పాటు కలిసి ఒకే ఇంట్లో కలిసి ఉండేవారు. తోడికోడల మధ్య చిన్నచిన్న మనస్పర్థలు వచ్చిన కలిసి సర్దుకుని పోయేవారు. అలా కుటుంబ సభ్యులు అంతా కలిసి కలిసి జీవించడం అంటే చిన్న విషయమే కాదు.అది కూడా ఒక గొప్ప విజయం అవుతుంది. కుటుంబం అంటే అంతా కలిసి ఉంటేనే దానికి అర్థం ఉంటుంది. కానీ ఇప్పట్లో ఉమ్మడి కుటుంబాలు చాలా అరుదుగా కనిపిస్తున్నాయి. ఎక్కడ చూసినా పెళ్లి అయింది అంటే వేరు కాపురాలు పెట్టే వారి సంఖ్య ఎక్కువే. ఇందుకు పలు కారణాలు ఉన్నాయి. కొందరు ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాలకు వెళ్లడం అక్కడే సెటిల్ అవ్వడం.ఇంకొందరు అత్తమామలతో కలిసి ఉండలేక, మరికొందరు ఇంకేదో కారణాల వలన ఇలా చాలావరకు చిన్న కుటుంబాలే ఉన్నాయి. ఒక రకంగా ప్రజలు ఈ పద్ధతికి అలవాటు పడిపోయారనే చెప్పాలి. కానీ దీనివలన జనాలలో కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానుబంధాలు పలచబడుతున్నాయనే చెప్పాలి. ఇది మానవ సంబంధాల విలువను తగ్గించేలా చేస్తుందని కొందరు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి కుటుంబాలతో లాభాలు..

ఉమ్మడి కుటుంబాలతో సమిష్టి, వ్యక్తిగత లాభాలు ఉంటాయి.అన్ని విషయాల్లో అంతా కలిసి చర్చించుకుని నిర్ణయం తీసుకునే వీలుంటుంది. అందరి అభిప్రాయాలను తెలిపితే ఉత్తమ ఆలోచన ఆచరణలో పెట్టి సత్ఫలితాలను పొందవచ్చు.తొందరపాటు నిర్ణయాలకు ఉమ్మడి కుటుంబాల్లో అవకాశం తక్కువ.అంతా పనుల్లో బయటకు వెళ్లిన వృద్ధులు ఇంట్లోనే ఆడవాళ్లకు రక్షణగా ఉంటారు. పనిలో నిమగ్నమైన ఆడవాళ్లకు, పిల్లలకు పెద్దలు చెప్పే ముచ్చట్లు ఆర్డర్లు కాలక్షేపంగా ఉంటాయి.నీతిని బోధిస్తుంటారు, లేకపోతే టీవీలకు అతుక్కుపోయి రోగాల పాలిన పడాల్సిందే.చిన్న పిల్లలపై తల్లిదండ్రులు కోపం పడితే వారి హృదయాలను గాయపరచకుండా తాతయ్యలు, నానమ్మలు దగ్గరకు తీసుకొని ఇచ్చే ఓదార్పు పిల్లల్లో ఆనందం నింపుతుంది. తల్లిదండ్రులకు శత్రువుగా భావించకుండా తాము చేసింది తప్పు అని పిల్లలు గ్రహించే జ్ఞానాన్ని పెద్దలు పిల్లలకు పంచుతారు.వారి అనుభవాలు,నాటి రాజుల కథల నుంచి ఇతర ఆసక్తి రేపే కథలెన్నో చెప్పడం పిల్లల్లో జ్ఞాపకశక్తి, గ్రహణశక్తి ధైర్యాన్ని సద్గుణాలను పెంపొందించడంలో పెద్దలు ముఖ్య భూమిక పోషిస్తారు.

వేరు కుటుంబాలతో చిక్కులు..

వేరు కుటుంబాలతో మేలు అనేది వాస్తవానికి దూరంగా ఉంటుంది.పెద్దల పాత్రలేని కుటుంబాల్లో చిక్కులు తప్పడం లేదు.పిల్లలకు బుద్ధులు నేర్పేవారు కనుమవుతున్నారు.నాటి సాంప్రదాయాలు, సాంస్కృతిని నేటి తరానికి అందించవలసిన వారధులు కనిపించడం లేదు.పెద్దల అనుభవంతో పాఠాలు పంచుకునేందుకు యువత ఉత్సాహం చూపడం లేదు.దీంతో తొందరపాటు నిర్ణయాలు ఆవేశంతో భార్యాభర్తల మధ్య జరిగే కొట్లాట మధ్య విడిపోయే వరకు దారితీస్తున్నాయి.అభిప్రాయ భేదాలను తొలగించి రాజీ చేసే వ్యక్తులు ఎవరు వారికి అందుబాటులో ఉండడం లేదు. కుటుంబంలో ఉండే ఒకరు ఇద్దరు కూడా వేరే పనులకు వెళ్లిపోవడంతో ఒంటరితనానికి గురవుతున్నారు. పిల్లలు కూడా టీవీలకు, సెల్ ఫోన్లకు బానిసలుగా మారి చదువుపై కూడా శ్రద్ధ చూపడం లేదు.చిన్న వయసులోనే సోడాబుడ్డి అద్దాలు పెట్టుకొని జబ్బులు పాలవుతున్నారు.

కన్నవారికి శోకం..

గ్రామంలోనే వేరుగా ఉంటూ రక్తం పంచుకుని పుట్టిన బిడ్డ పరాయిలా తిరుగుతుంటే తల్లిదండ్రుల గుండెలు తరుక్కుపోతున్నాయి. జన్మనిచ్చిన తల్లిదండ్రులను వారసులు వారాలు, నెలల చొప్పున పంచుకుంటున్నారు.ఇవే ప్రస్తుతం కనిపిస్తున్న దృశ్యాలు. లేదంటే వారిని వేరుగా ఉంచి నెలకింత అంటూ చెల్లిస్తున్నారు. మరికొందరు ఉద్యోగరీత్యా వేరే చోటకు వెళ్లి తల్లిదండ్రులను తమతో తీసుకెళ్లేందుకు సాహసం చేయలేక వృద్ధాశ్రమాలకు పంపుతున్నారు. కొంతమంది తల్లిదండ్రులు దాన్ని జీర్ణించుకోలేక పోలీసులకు మానవ హక్కులను ఆశ్రయిస్తున్న పరిస్థితి.

డాక్టర్ అచ్చన్న కుటుంబానికి న్యాయం జరగాలి - అమీర్‌బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని కో-ఆపరేటివ్ కాలనీలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వి ఎస్ అమీర్ బాబు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కడప నగరంలో అఖిలపక్ష పార్టీలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టినటువంటి ర్యాలీకి పోనివ్వకుండా తనను హౌస్ అరెస్టు చేయడం వైసీపీ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని వికృత చేష్టలు చేస్తున్నారని పశుసంవర్ధక శాఖలో డిడి డాక్టర్ అచ్చన్న దళితుడైనందుకు ఆయనను కిడ్నాప్ చేసి అన్నమయ్య జిల్లా రామాపురం గువ్వల చెరువు ఘాటు లోయలో ఆయన చనిపోవడం జరిగింది. అచ్చన్నది ముమ్మాటికి హత్యానని వివిధ రాజకీయ పార్టీలు మరియు ప్రజా సంఘాలు వారి కుటుంబ సభ్యులు అచ్చన్న హత్య పైన అనుమానాలు ఉన్నాయని రీ పోస్టుమటం చేసి సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలన్న డిమాండు చేస్తున్న మమ్మలను ఇలా వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షాల గొంతును నొక్కిందుకు పోలీసు వ్యవస్థలను అడ్డుపెట్టుకొని ఇలా అరెస్టులు చేయడం దారుణమని జగన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కాలం మనగడ సాధించలేదని తొందరలోనే ఈ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని అమీర్ బాబు అన్నారు. ఇందులో తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి జల తోటి జయకుమార్ తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పకడ్బందీగా ఇన్విజిలేటర్లు, చీఫ్ డిపార్ట్మెంట్ పోలీసుల మధ్య గట్టి బందోబస్తుతో పరీక్షలు నిర్వహించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 176మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 169మంది, కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 105మంది రాస్తుండటంతో ఇటీవల 3వ తేదిన తెలుగు పేపర్ లీకేజీ కావడంతో విద్యార్థులకు శాపంగా మారిందని, కావున పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటుచేశారు. స్టేట్ అబ్జర్వర్ వెంకటకృష్ణారెడ్డి, డీఈఓ రాఘవరెడ్డి అదేశాల మేరకు పరీక్షా కేంద్రాల గట్టి బందోబస్తును ఏర్పాటుచేశారు.

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-కాశినాయన : జగనన్నతోనే అభివృద్ధి సాధ్యమని కాశినాయన మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ నల్లేరు విశ్వనాథరెడ్డి, మరియు మండల జడ్పిటిసి సత్యనారాయణ రెడ్డిలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మా నమ్మకం నువ్వే మా జగనన్న కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీ అవధూత కాశినాయన మండలం కత్తెర గండ్ల గ్రామ పంచాయతీలోని చెన్నవరం గ్రామ పరిధిలో శ్రీ అవధూత కాశినాయన మండలము వైసీపీ అధ్యక్షులు నల్లేరు విశ్వనాథ రెడ్డి, కాశినాయన మండలం దేవసాని సత్యనారాయణ రెడ్డి సచివాలయ కన్వీనర్ బిజివేముల రామక్రిష్ణా రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు పుల్లూరు మాబు, చిన్న వంకల రామసుబ్బారెడ్డి, పోతుగంటి బాదుల్లా ఆధ్వర్యంలో గృహసారథులు, వాలంటీర్లు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఈ 4 సంవత్సరాలలో జగనన్న చేసిన పరిపాలన గురించి, ప్రజలకు అందుతున్న పథకాలను వివరిస్తూ మరొక సంవత్సర కాలంలో జరగబోయే ఎన్నికల యందు మీ ఆశీర్వాదం మెండుగా జగనన్నకు ఉండాలని తెలుపుతూ ప్రతి ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించి ఆ ఇంటి సభ్యుడు చేత 8296082960 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇప్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు పుల్లూరు షమీల,డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిశ్యత్తు కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపాల్టీ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిశ్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసి పరిపాలన చేయడమే కాకుండా అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారని కొనిఆడారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేయడమే కాకుండా అమ్మఒడి, ఆరోగ్య శ్రీ పథకం పేదలకు వరంటాంటిదన్నారు. జగనన్నే మా భవిశ్యత్తు కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా పేదల సంక్షేమాన్ని తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం రూపొందించి ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకొని, ప్రభుత్వ పథకాలను వారికి ఏ విధంగా అందుతున్నాయో అని తెలుసుకునేందుకు జగనన్నే మా భవిశ్యత్తు కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి వాస్తవ్యులు కీర్తిశేషులు సి.లక్ష్మి 15 వ వర్ధంతి సందర్భంగా భార్య సి.కృష్ణ కుమారి ఆర్థిక సౌజన్యంతో స్థానిక బండ పల్లె ప్రేమాలయం వృద్ధాశ్రయం నందు అన్నదానం చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ద్వారా నిర్వహిస్తున్నామని పేద ప్రజలకు సహాయం చేసే అవకాశం కలగడం భగవంతుడు మానవులకు ఇచ్చిన గొప్ప వరం అని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ డబ్బులు వృధా చేయకుండా ఇలా ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి హరీష్ చంద్ర,కుమారుడు సి.రవితేజ,కోడలు మీన,కూతురు లక్ష్మి ప్రత్యూష,అల్లుడు శ్రీహరి,యాక్షిత్,జ్యోతి, యశ్వంత్,శ్రీకాంత్, శ్రీహన్ ఆశ్రమమ్ మేనేజర్ సుబ్బయ్య, వృద్ధాశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళపై రాళ్లదాడి

విశాలాంధ్ర-మదనపల్లె: వృద్ధ మహిళపై ప్రత్యర్థులు రాళ్లతో పై చాచిక దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. మదనపల్లి మండలంలో శనివారం జరిగిన ఘటనపై పోలీసులు, బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని పెంచుపాడు పంచాయతీ పందివారిపల్లెకు చెందిన లేట్ నారాయణరెడ్డి భార్య ఎన్ సరస్వతమ్మ60కి గతంలో ఇల్లు లేకపోవడంతో ప్రభుత్వం జగనన్న ఇంటిని మంజూరు చేసింది. ఆ స్థలంలో ఆమె ఇటీవల గుణాధం నిర్మించుకుంది. కొత్తగా నిర్మించిన ఆమె గుణాధంపై అదే ఊరికి చెందిన సుబ్బిరెడ్డి తన ట్రాక్టర్ను నడిపి గుణాధం దామేజ్ చేయడంతో నిలదీసింది. ఇది మా దారి అంటూ ఆగ్రహించిన సుబ్బిరెడ్డి తన అనుచరులతో బండరాళ్లు తీసుకొని వృద్ధ మహిళపై విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గతంలోనూ పలుమార్లు భర్త లేని ఒంటరి మహిళపై దాడి చేసి చిత్రహింసలకు గురి చేశారు. ఒంటరిగా ఉన్న వృద్ధురాలని కొట్టిన దిక్కు లేరని సుబ్బిరెడ్డి రెచ్చిపోయి రాళ్లతో కొట్టి చంపడానికి ప్రయత్నం చేశాడు. ప్రత్యర్థుల దాడిలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో పడి ఉన్న బాధితురాలిని గ్రామస్తులు గమనించి చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్లు వెంటనే తిరుపతికి వెళ్లాలని సూచించారు. ఘటనపై మదనపల్లి రూరల్ పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర-మదనపల్లి: ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మదనపల్లి పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. ఘటనపై వన్ టౌన్ పోలీసుల కథనం మేరకు వివరాలు.. బెంగళూరు మహానగరం, ఉల్ల ఉప్పునగర్లో కార్పెంటర్ పని చేస్తున్న శ్రీనివాస ఆచారి భార్య అమరావతి(35) ఇటీవల అక్కడి వేరొక యువకునితో వెళ్లిపోయింది. భర్త ఫిర్యాదుతో ఉప్పునగర్ పోలీసులు అమరావతి అదృశ్యంపై మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం2రోజుల క్రితం ఆచూకి లభించడంతో ఆమెను తీసుకొచ్చి మదనపల్లిలోని తల్లి లక్ష్మీదేవి చెంత వదిలివెళ్లారు. లక్ష్మి ఓ డాక్టర్ ఇంట్లో పాచిపని చేస్తుండేది. అక్కడే ఉంటున్న అమ్మ వద్దనే అమరావతి రెండురోజులుగా ఉంటోంది. ప్రియుడు ఎడబాటు కావడం, భర్త కాపురానికి రానికపోవడం తో తీవ్ర మనోవేదన గురైన అమరావతి డాక్టర్ ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. ఘటనపై వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మదనపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం..

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

మరో యువకుడి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-మదనపల్లి: బైక్ రేసింగ్ లో ఒకే ఒక్కడు అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోయాడు. మరో యువకుడు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. శుక్రవారం రాత్రి మదనపల్లి పట్టణం బస్సునికొండ బైపాస్ రోడ్డులో జరిగిన ఘటనపై పోలీసులు మృతుని కుటుంబ సభ్యుల కథనం.. మదనపల్లి బైపాస్ రోడ్డుకు స్థానిక అప్పారావు తోటలో కాపురం ఉంటున్న మెకానికులు ఫైరోజ్ కొడుకు ఫైజు(20), ఆరిఫ్ కొడుకు ముబారక్(18)లు శుక్రవారం రాత్రి బైకులో బసినికొండకు రేసింగ్ కోసం వెళ్లారు. అక్కడ ఒగ్గు తెలియని లారీ ఢీకొని ఫైజ్ అక్కడికక్కడే చనిపోగా, గాయపడ్డ ముబారక్ ను చికిత్సల కోసం స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతికి తరలించారు. ఘటనపై రూరల్ పోలీసులు కేసువిచారణ చేస్తున్నట్లు తెలిపారు.

అల్పాహారం ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట: ఆకలితో అల్లాడుతున్న నిరుపేద నిరాశ్రయులను ఆదుకునేందుకు తమ వంతు సహాయంగా శనివారం పట్టణ కేంద్రంలోని కొత్త బస్టాండ్, రైల్వే స్టేషన్, పాత బస్టాండ్ తదితర ప్రాంతాలలో ఉన్నటువంటి అభాగ్యులకు సోదరుడు భాస్కర్ కుమారుడు బచ్చోటి ప్రణయ్ దీప్, కుమార్తె బచ్చోటి ప్రణీత లు అల్పాహారం ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా నిలిచి, మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మా పెద్దనాన్న బచ్చోటి రామకృష్ణ భౌతికంగా మా నుంచి దూరమైనప్పటికీ ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ రెండవ వర్ధంతి సందర్భంగా నిరుపేద అభాగ్యులకు అల్పాహారం ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో నిరుపేద అభాగ్యులను ఆదుకునేందుకు సహాయ సహకారాలు చేయాలని కోరారు.

అచ్చెన్న మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : పశుసంవర్ధకశాఖ డీడీ డాక్టర్ సి.అచ్చన్న హత్యపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మెంబర్ బండి జకరయ్య డిమాండ్ చేశారు. శనివారం నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకోవడం అన్యాయమన్నారు. ఉదయాన్నే వచ్చి అరెస్టు చేయడం దారుణమన్నారు.